
సభల్లో సరదాలు
చలపాక ప్రకాష్

# నేనేం చెయ్యాలి?

ఇదే వేదికపై సభాధ్యక్షులు "తాజ్‌మహల్ గురించి కవిత్వం రాయాలంటే, తాజ్‌మహల్ చూడాలి. తాజ్‌మహల్‌ని తాకాలి. తాజ్‌మహల్‌ని అణువణువునూ తాకి..తాగి పులకరించిపోవాలి. అప్పుడే దానిపై మంచి కవిత్వం వస్తుంది" అని కవితాధోరణిలో ప్రసంగించుకుంటూ ఊగిపోయారు.

అక్కడే ప్రేక్షకుల్లో ఉన్న.. హైదరాబాద్‌నుండి విచ్చేసిన ఓ యువకవి "ఇప్పుడు నేనో వేశ్య గురించి కవిత రాయాలను కుంటున్నాను. నేనేం చెయ్యాలి?" అంటూ లొట్టలేసుకుంటూ ఆనందంలో మెలికలు తిరిగిపోయాడు.

# కోడి ఈకలు

**ఒ**క పుస్తకావిష్కరణ సభ జరుగుతోంది. ఆ పుస్తకాన్ని ఆవిష్కరించవలసిన ముఖ్య అతిథి, ఆవిష్కర్త ఆ పుస్తకాల ప్యాకెట్‌ని చేతులోకి తీసుకున్నాడు ఆవిష్కరించడానికి. ప్రెస్ ఫోటోగ్రాఫర్లు, టి.వి. ఛానెల్స్ వీడియోగ్రాఫర్‌లు ప్రేక్షకులకు అడ్డంగా నిల్చుని ఆవిష్కర్తను కవర్ చేసేసారు.

ఆవిష్కర్త ఆ పుస్తకాల ప్యాక్‌ని చించడానికి ప్రయత్నించాడు. అది ఊడలేదు. గట్టిగా వుండేందుకు నిర్వాహకులు ఆ ప్యాకెట్‌ని పార్శిల్ కట్టే ప్లాష్టర్‌లతో ప్యాక్ చేసినట్టున్నారు. చాలా గట్టిగా ఉందది. మళ్ళీ గట్టిగా గోళ్ళతో పీకడానికి ప్రయత్నించాడు ఆవిష్కర్త. అయినా ఊడిరాలేదు. పైగా రబ్బరులా సాగింది దానిపై వున్న ప్లాస్టిక్ కవర్.

ప్రేక్షకులు గమనిస్తున్నారన్న సిగ్గుతో కంగారుగా మళ్ళీ గట్టిగా పీకాడు. ఆ విసురుకు ప్యాకెట్ ఎగిరి అల్లంత దూరంలో పడింది. చాలా అవమానంగా ఫీలయ్యి ఆ ఆవిష్కర్త రుసరుస లాడుతూ ఆ ప్యాకెట్‌ని

# మా దగ్గరున్నాయి

"శ్రీశ్రీ రాసిన 'మహాప్రస్థానం'లోని కవితలు తూచే రాళ్ళు చలం తనదగ్గర లేవన్నాడు తాను రాసిన 'ముందుమాట'లో. కాని మా దగ్గరున్నాయి" అన్నారు ప్రముఖ సాహితీ విమర్శకులు జి.సుబ్బారావు.

చలం అంతటి గొప్ప సాహితీవేత్తే నావల్ల కాదని తేల్చేస్తే, ఈయనేంటీ తన దగ్గర వున్నాయంటున్నాడు? అని మనస్సులో ఆశ్యర్యంగా అనుకుంటూ "ఎలా?" అడిగారు ప్రముఖ కవి, సాహితీ విమర్శకులు డా॥ అద్దేపల్లి రామమోహనరావు.

"ఏ పుస్తకాన్ని అయినా పోస్ట్ చెయ్యాలంటే మేము తూకం వేసి స్టాంపులెంతో చెబితేనే కదా" అంటూ నవ్వుతూ చెప్పారు వృత్తిరీత్యా పోస్టాఫీసులో ఉద్యోగి అయిన సుబ్బారావుగారు.

అంతే! ఆ జోక్‌కి నోరెళ్ళబెట్టారు డా॥ అద్దేపల్లి.❋

(అక్టోబర్ 2 2013 న విజయవాడలో జరిగిన ఓ పుస్తకావిష్కరణ సభలో డా॥ అద్దేపల్లి వేదికపై ఈ జోక్ చెప్పి సున్నితంగా చమత్కరించారు)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sabhallo+Saradalu**

* * *